


ఆంధ్రజ్యోతి WARANGAL CITY

వరంగల్ సిటీ

• వరంగల్ • ఖిలావరంగల్ • గీసుగొండ • సంగెం

సోమవారం 6 ఫిబ్రవరి 2023



# ఘనంగా జాతీయ స్థాయి కరాటే పోటీలు

**ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు**

నర్సంపేట, ఫిబ్రవరి 5: నర్సంపేటలోని పద్మశాలి గార్డెన్‌లో ఆదివారం షిటోకాన్ జపాన్ కరాటే డూ ఇండియా హంబు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రచ్చ శ్రీనుబాబు, రచ్చ భవానిచంద్ నేతృత్వంలో జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మహారాష్ట్రకు చెందిన కరాటే మాస్టర్ గణేశ్ మార్గజి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఉదయం ప్రారంభమైన కరాటే పోటీలు రాత్రి 6.30 గంటలకు ముగిశాయి. ఈ పోటీల్లో మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి వెయ్యి మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర కరాటే మాస్టర్ గణేశ్‌మార్గజి మాట్లాడుతూ కరాటే క్రీడ అందరికీ అవసరమని, విద్యార్థులు, యువకులు తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. ఈ పోటీల్లో హనుమకొండకు చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించారు. రెండవ ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను బిట్స్ కళాశాల అనుబంధ బాలాజీ టెక్నో స్కూల్ కరాటే విద్యార్థులు కైవసం చేసుకున్నారు. గణేశ్‌మార్గజీ, మల్లి కార్జున్ గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, బిసి ఎన్‌రెడ్డి టోర్నమెంట్ చీఫ్ జడ్జిలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ గ్రంథాలయ నిర్వాహకులు కాసుల రవికుమార్, వ్యాపారవేత్త శ్రీరాం ఈశ్వరయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేరుగు శివకోటి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల కరాటే మాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బ్లాక్ బెల్టులను ప్రదానం చేశారు.



కరాటే పోటీలో తలపడుతున్న తమిళనాడు విద్యార్థులు



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL సోమవారం 6 ఫిబ్రవరి 2023

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి

# ఘనంగా జాతీయ స్థాయి కరాటే పోటీలు

**ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు**
**రెండో ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా బాలాజీ టెక్నో స్కూల్**

నర్సంపేట, ఫిబ్రవరి 5 : నర్సంపేటలోని పద్మశాలి గార్డెన్‌లో ఆదివారం షిటోకాన్ జపాన్ కరాటే డూ ఇండియా హంబు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రచ్చ శ్రీనుబాబు, రచ్చ భవానిచంద్ నేతృత్వంలో జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మహారాష్ట్రకు చెందిన కరాటే మాస్టర్ గణేశ్‌మార్గజి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఉదయం ప్రారంభమైన కరాటే పోటీలు రాత్రి 6.30 గంటలకు ముగిశాయి. ఈ పోటీల్లో మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి వెయ్యి మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర కరాటే మాస్టర్ గణేశ్‌మార్గజి మాట్లాడుతూ కరాటే క్రీడ అందరికీ అవసరమని, విద్యార్థులు, యువకులు తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. చిల్డ్రన్స్ గ్రంథాలయ నిర్వాహకులు కాసుల రవికుమార్, వ్యాపారవేత్త శ్రీరాం ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కరాటే మాస్టర్లను నియమించాలని కోరారు. ఆత్మరక్షణకు దోహదపడే ఈ క్రీడను బాల్యదశ నుంచే పాఠశాలల్లో నేర్చుకునే విధంగా కరాటే మాస్టర్లను నియమించి రూ.50వేల వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.





కరాటే పోటీలో తలపడుతున్న తమిళనాడు విద్యార్థులు, విద్యార్థులకు బ్లాక్ బెల్ట్‌లు అందజేస్తున్న మాస్టర్లు, ప్రముఖులు

జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేరుగు శివకోటి మాట్లాడుతూ ఆత్మరక్షణ, శరీర దారుఢ్యానికి దోహదపడే కరాటేను నేర్చుకోవాలన్నారు. కొన్నేళ్లుగా కరాటే పోటీలు నిర్వహిస్తూ రాష్ట్ర. జాతీయ స్థాయి కరాటే క్రీడాకారులకుప్రోత్సాహాన్ని అందిస్తున్న నర్సంపేటకు చెందిన కరాటే మాస్టర్లు రచ్చ శ్రీనుబాబు, రచ్చభవానిచంద్‌ను ఆయన అభినందించారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హనుమకొండకు చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించారు. రెండవ ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను బిట్స్ కళాశాల అనుబంధ బాలాజీ టెక్నో స్కూల్ కరాటే విద్యార్థులు కైవసం చేసుకున్నారు. గణేశ్‌మార్గజి, మల్లికార్జున్‌గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, బిసిఎన్ రెడ్డి టోర్నమెంట్ చీఫ్ జడ్జిలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కరాటే మాస్టర్లు, క్రీడాకారులుపాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బ్లాక్ బెల్టులను ప్రదానం చేశారు.